జిల్లా వార్తలు నేటి నుంచి మెయిన్ ఎడిషన్ బ్రాడ్‌షీట్‌లో వస్తాయి. పాఠకులు గమనించగలరు.
- ఎడిటర్



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 20.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 175 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి


బుధవారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 5-46. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి ఉదయం 11-15 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 10-58 వరకు. వర్జ్యం: ఉదయం 9-13 నుంచి ఉదయం 10-45 వరకు. రాహుకాలం: పగలు 12-13 నుంచి పగలు 1-36 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-51 నుంచి పగలు 12-35 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-22 నుంచి రాత్రి 7-55 వరకు.

• మహబూబ్‌నగర్‌లో శ్మశానం



మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం ఇప్పటూరు శివారులో ఇసుక దందాకోసం కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని దళితులు ఆరోపిస్తున్న శ్మశాన వాటిక స్థలం

• వరంగల్‌లో సర్కారు భూమి



భూపాలపల్లి జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ నేత ట్రాక్టర్‌తో చదును చేయించిన ప్రభుత్వ భూమి

# దళితుల శ్మశానం కబ్జా

## కాంగ్రెస్ నేత ఆక్రమణపై రోడ్డెక్కిన ఇప్పటూరు దళితులు

- మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ పీఎస్‌లో ఇప్పటూరు గ్రామ దళితుల ఫిర్యాదు
- బాధితులపై ఉల్టా కేసు పెట్టిన కృష్ణయ్య
- అది రెండు మండలాల సరిహద్దు అంటూ జారుకున్న రెవెన్యూ, మైనింగ్ అధికారులు
- సర్వేకు మహబూబ్‌నగర్ కలెక్టర్ ఆదేశం
- తప్పుడు కేసులకు భయపడేది లేదు
- హద్దులు పాతకపోతే ఆందోళన: దళితులు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక కాంగ్రెస్ నేతకు, దళితులకు మధ్య భూ వివాదం రాజుకున్నది. తరతరాలుగా తాము వినియోగిస్తున్న శ్మశానవాటికను ధ్వంసం చేసి, దానిని చదును చేశారంటూ ఇప్పటూరుకు చెందిన దళితులు రోడ్డెక్కారు. తమకు న్యాయం చేయాలంటూ తొలుత రెవెన్యూ అధికారులను ఆశ్రయించారు. అయితే అది తమ పరిధిలోకి రాదంటూ రెండు మండలాల తహసిల్దార్‌లు తప్పించుకునే ప్రయత్నం చేశారు. దీంతో దళితులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మరోవైపు సదరు కాంగ్రెస్ నేత ఫిర్యాదు మేరకు శ్మశానవాటిక పరిరక్షణ కోసం పోరాడుతున్న దళితులపై పోలీసులు ఉల్టా కేసు నమోదు చేయడంతో ఈ వ్యవహారం మరింత వేడెక్కింది. మహబూబ్‌నగర్ జిల్లా › 2వ పేజీలో

### సర్కారు భూమి కబ్జాకు కాంగ్రెస్ నేత యత్నం


- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు
- భూపాలపల్లి జిల్లాలో ఘటన › 2

### కాంగ్రెస్ ఎమ్మెల్యే కబ్జాపై సీఎంకు ఫిర్యాదు


- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై ప్రజావాణిలో కంప్లెయింట్ › 2
- కాప్రాలో 61 ఎకరాలు ఆక్రమించారని బాధితుల ఆవేదన

# రాష్ట్రంలో నాలుగు కరోనా కేసులు

- అప్రమత్తమైన వైద్యారోగ్యశాఖ
- గాంధీ దవాఖానాలో ఐసొలేషన్ వార్డులు
- సుదీర్ఘ విరామం తర్వాత కరోనా బులెటిన్
- మాస్క్ లేకపోతే జరిమానా విధింపు
- మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం



హైదరాబాద్/బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో గత 24 గంటల్లో నాలుగు కరోనా కేసులు వెలుగుచూశాయి. ఈమేరకు వైద్యారోగ్యశాఖ మంగళవారం ఓ బులెటిన్‌లో తెలిపింది. మొత్తం 402 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో నలుగురికి పాజిటివ్‌గా తేలింది. 9 కేసులు యాక్టివ్‌గా ఉన్నట్టు వివరించింది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 వెలుగుచూసిన నేపథ్యంలో అన్ని రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం పరీక్షలు నిర్వహించగా నాలుగు కేసులు వెలుగుచూశాయి. కరోనా కేసుల నేపథ్యంలో వైద్యాధికారులు సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో 50 పడకలతో కూడిన ప్రత్యేక వార్డును సిద్ధం చేశారు. క్యాజువాలిటీ వార్డు వెనకవైపున 50 పడకలతో ఐసోలేషన్ వార్డు, మెటర్నిటీ విభాగం సమీపంలో మహిళల కోసం ప్రత్యేకంగా 20 పడకలతో మరో ఐసొలేషన్ వార్డు ఏర్పాటు చేసినట్టు దవాఖాన సూపరింటెండెంట్ ఎం రాజారావు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరీ ముఖ్యంగా పదేండ్లలోపు చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, దీర్ఘకాల సమస్యలతో బాధపడుతున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి ఒక్కరు విధిగా మాస్కులు ధరించాలని, భౌతికదూరం పాటించాలని, తరచూ చేతులను శుభ్రం చేసుకోవాలని కోరింది. మాస్కు ధరించకుంటే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. ఫ్లూ లక్షణాలైన జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ముక్కుకారడం, శ్వాసలో ఇబ్బందులు వంటివి కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కొవిడ్ పరీక్ష చేయించుకోవాలని కోరింది. ఉస్మానియా దవాఖాన, నల్లకుంట ఫీవర్ దవాఖాన, ఎర్రగడ్డ ఛాతీ దవాఖాన, నిలోఫర్‌లో ముందస్తు చర్యల్లో భాగంగా ఐసొలేషన్ వార్డులను అందుబాటులో ఉంచారు.



# స్టార్క్ జాక్‌పాట్

## 24.75 కోట్లకు కోల్‌కతాకు



- ఐపీఎల్ చరిత్రలో రికార్డు ధర › 14
- చెన్నై జట్టులో అవనీశ్‌రావుకు చోటు
- 20 లక్షలకు సూపర్‌కింగ్స్ సొంతం
- తొలిసారే చోటు.. లీగ్‌లోకి సిరిసిల్ల కుర్రాడు
- ముగిసిన ఐపీఎల్ వేలంపాట

*దుబాయ్‌లో నిర్వహించిన ఐపీఎల్ వేలంపాటలో కంగారూ క్రికెటర్లపై కనకవర్షం కురిసింది. మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ కండ్లు చెదిరే ధర పలికారు. స్టార్క్‌ను 24.75 కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ వశం చేసుకోగా, కమిన్స్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ 20.50 కోట్లకు దక్కించుకున్నది.*

## పాలిటెక్నిక్‌లు అటానమస్!

- ఏఐసీటీఈ మార్గదర్శకాలు
- గతంలో డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీలకు స్వయంప్రతిపత్తి
- ఇదే తరహాలో పాలిటెక్నిక్ కాలేజీలకు ఇచ్చేందుకు చర్యలు › 9




## అమెరికాలోనే హెచ్1బీ వీసాల రెన్యువల్

- పైలట్ ప్రోగ్రామ్‌కు ఓఐఆర్‌ఏ
- ఈ నెల 15న ఆమోదం › 11
- తొలుత 20 వేల వీసాలు
- భారతీయులకు ప్రయోజనం

## తెలంగాణ మరో 900 కోట్ల అప్పు

- బాండ్ల విక్రయాల ద్వారా ఆర్బీఐ నుంచి రుణం › 2








విపక్షాల ఆందోళనల నడుమ కొనసాగుతున్న రాజ్యసభ కార్యకలాపాలు

# 49 మంది ఎంపీలపై వేటు

## ఉభయసభల్లో కొనసాగుతున్న సస్పెన్షన్ల పరంపర › 10

- ఇప్పటివరకు 141 మందిపై చర్యలు.. వీరిలో 95 మంది లోక్‌సభ సభ్యులు, 46 మంది రాజ్యసభ సభ్యులు
- సభలో 2/3కు తగ్గిన 'ఇండియా' కూటమి బలం.. సోనియా, రాహుల్‌సహా 9 మందే కాంగ్రెస్ ఎంపీలు
- విపక్షాలను గెంటేసి బిల్లులకు ఆమోదం.. భారీగా ఎంపీల సస్పెన్షన్ ఇదే తొలిసారి

# కాంగ్రెస్ హామీలపై సిద్ధు వర్సెస్ కేటీఆర్




- హామీల అమలుకు డబ్బు లేదన్న వీడియో వైరల్
- ఎక్స్ ద్వారా వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే కేటీఆర్
- తెలంగాణలోనూ ఇలాగే జరగనుందా అని సందేహం
- అది బీజేపీ సృష్టించిన ఫేక్ వీడియో: సిద్ధరామయ్య

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీపై ఎక్స్ వేదికగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మంగళవారం ట్వీట్ల వార్ జరిగింది. మొదట సిద్ధరామయ్యకు సంబంధించిన ఓ వీడియోను కేటీఆర్ పోస్ట్‌చేస్తూ హామీల అమలుపై సందేహం వ్యక్తం చేశారు. ఖజానాలో డబ్బు లేదంటూ ఎన్నికల హామీలపై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని, తెలంగాణ ప్రజల భవిష్యత్తు కూడా ఇలాగే ఉండబోతున్నదా? అని కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, ఇక తెలంగాణ › 3వ పేజీలో

# ఏసీబీ డీజీగా ఆనంద్

- ఎస్ఐబీ డీఐజీగా సుమతి
- డీజీపీగా రవిగుప్తాకు పూర్తి బాధ్యత
- రోడ్‌సేఫ్టీ డీజీగా అంజనీకుమార్
- జైళ్లశాఖ డీజీగా సౌమ్యమిశ్రా
- 20 మంది ఐపీఎస్‌ల బదిలీ › 7





## ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల ఆందోళన

- మెదక్‌లో విధుల బహిష్కరణ
- మహిళల ఉచిత ప్రయాణంతో ఓవర్‌లోడ్ అవుతుందని ఆవేదన
- బస్సు ఆపకపోతే మహిళ భర్త కొట్టేందుకు వచ్చాడని ఆగ్రహం
- డ్రైవర్ ఫిర్యాదు.. నిందితుడిపై కేసు

› 3



# అద్వానీకి స్వా..గతం!

- జనవరి 22న అయోధ్య రామాలయం ప్రారంభం
- బీజేపీ వెటరన్స్ అద్వానీ, జోషీలకు అవమానం
- ప్రారంభోత్సవానికి హాజరు కావొద్దన్న ట్రస్టు
- ఆలయ నిర్మాణానికి కారణమైన వారినే రావొద్దంటారా అని పెద్దఎత్తున విమర్శలు
- దిద్దుబాటుకు రంగంలోకి దిగిన వీహెచ్‌పీ
- ఎల్‌కే అద్వానీ, జోషీలను స్వయంగా కలిసి ఆహ్వానం పలికిన వీహెచ్‌పీ నేతలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): గతంలో అయోధ్య రామాలయం అంశం ఎప్పుడు, ఎక్కడ చర్చకు వచ్చినా వెంటనే గుర్తుకు వచ్చేది ఇద్దరే ఇద్దరు. వాళ్లే బీజేపీ సీనియర్ నేతలు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి. అయితే ఉత్తరప్రదేశ్‌లోని అదే అయోధ్యలో దశాబ్దాలుగా కొనసాగిన వివాదానికి ముగింపు తర్వాత ఎట్టకేలకు ప్రారంభమైన › 10వ పేజీలో

## 6 నెలల్లో తేల్చండి


- జ్ఞానవాపిపై జిల్లా కోర్టుకు అలహాబాద్ హైకోర్టు ఆదేశం
- మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్ల కొట్టివేత › 10
- చివరివరకు పోరాడుతాం: మసీదు కమిటీ స్పష్టీకరణ



# దిగుమతులే దిక్కు!

- తిండి కోసం దిక్కులుచూసే దుస్థితికి దేశం
- అమాంతం పడిపోయిన చక్కెర ఉత్పత్తి
- వచ్చే సంవత్సరం దిగుమతిపైనే ఆధారం!
- ఇప్పటికే గోధుమ, కంది పప్పు, వంట నూనెను దిగుమతి చేసుకొంటున్న భారత్ › 11

నిరుడి కంటే 13% తగ్గిన బియ్యం సేకరణ



# ఆర్థిక స్థితిపై పవర్‌పాయింట్

- అసెంబ్లీలో పీపీటీకి రాష్ట్ర సర్కారు ఏర్పాట్లు
- శ్వేతపత్రం విడుదల చేయనున్న ప్రభుత్వం
- నివేదిక సిద్ధం చేసిన అధికారులు
- ప్రభుత్వం.. ప్రతిపక్షం.. టగ్ ఆఫ్ వార్
- కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమైన ప్రతిపక్ష బీఆర్‌ఎస్

› 2

తమకూ పీపీటీకి అవకాశమివ్వాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు హరీశ్‌రావు వినతి